ఉమ్మడి జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు



జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీల్లో)
వికారాబాద్	బంట్వారం	8.1
రంగారెడ్డి	ఇబ్రహీంపట్నం	8.2
మేడ్చల్	మూడుచింతలపల్లి	10.5



కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ కోటిరెడ్డి

సమాజంలో గౌరవంగా జీవించాలి

» మేడ్చల్-మల్కాజిగిరి డీసీపీ కోటిరెడ్డి

మేడ్చల్ టౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సమాజంలో గౌరవంగా జీవిస్తు మంచి పేరు తెచ్చుకోవాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి సూచించారు. ఆయన సోమవారం మేడ్చల్ పోలీస్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఎస్ పరిధిలోని రౌడీ షీటర్ కేసులు ఉన్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ వారితో మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ తమ నడవడికను మార్చుకొని సమాజంలో గౌరవంగా జీవించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. శాంతి పరిరక్షణ కోసం పాటు పడే వారికి పోలీసుల సహకారం ఎల్ల వేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రేణుకాదేవి

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

» జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

కులకచర్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. సోమవారం కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను ప్రశ్నలు అడగగా సరైన సమాధానాలు ఇవ్వకపోవడం అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఆమె మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఇలా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో బోధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రోజు తాజా కూరగాయలతో వంటలు తయారు చేసి అందించాలని ఏజెన్సీ మహిళలకు సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి ట్యాంకును తొలగించి కొత్త ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో హబీబ్ అహ్మద్, హెచ్ఎం అంజిలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మహానగరాన్ని విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆర్ఆర్ఆర్, ఔటర్ రింగు రోడ్డును అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇటీవలే రావిర్యాల ఔటర్ జంక్షన్ నుంచి ఆమనగల్లు వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా మరో రోడ్డు నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. కొత్వాల్‌గూడ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి పరిగి మండలం చిట్యాల వరకు 51.4కి.మీ రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన విడుదల చేసింది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని ఆరు మండలాల పరిధిలోని 25 గ్రామాలను కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపింది.



వడివడిగా..

గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల నిర్మాణం

మరో రేడియల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం

కొత్వాల్‌గూడ నుంచి పరిగి(చిట్యాల) వరకు 51.4 కి.మీ.

ఔటర్ రింగు రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం

100మీ. రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటన

6 మండలాల పరిధిలో 25 గ్రామాల్లో భూసేకరణ

వికారాబాద్ జిల్లాకు మహర్దశ

ఈ నెలఖరులోగా అభ్యంతరాల స్వీకరణ

భూసేకరణపై స్థానికుల్లో అలజడి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి): కొత్తగా నిర్మించనున్న రీజినల్ రింగురోడ్డును ఔటర్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ నగరం నలువైపులా 11 రేడియల్ రోడ్లు నిర్మిస్తామని ఇంతకు ముందు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల రావిర్యాల ఔటర్ రింగురోడ్డు జంక్షన్ నుంచి కొత్తగా నిర్మించే భారత్ ఫ్యూచర్ సిటీ మీదుగా ఆమనగల్లు వరకు 100 మీటర్ల వెడల్పులతో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు నోటిఫికేషన్ జారీచేసి టెండర్లు కూడా పిలిచిన విషయం తెలిసిందే. తాజాగా ఔటర్ రింగు రోడ్డును, కొత్తగా నిర్మించే రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ రెండో గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి పరిగి మండలం చిట్యాల వరకు (రీజినల్ రింగురోడ్డు ఎన్‌హెచ్ 167 కలిసే ప్రాంతం) 51.4 కిలోమీటర్ల మేర 100 మీటర్ల వెడల్పుతో ఈ రోడ్డు

మిగతా 7వ పేజీలో...



రోడ్డు ప్రతిపాదిత గ్రామాలు

రంగారెడ్డి జిల్లా (మండలాల వారీగా..)

శంషాబాద్: కొత్వాల్‌గూడ, శంషాబాద్, అమ్మపల్లి, నర్కూడ, సుల్తాన్‌పల్లి, కాచారం, రాయన్నగూడ, మల్కారం, రామాజీపూర్

షాబాద్ : సోలిపేట, హయతాబాద్, పెద్దవేద, దామరపల్లి, మాచన్‌పల్లి, నాగర్‌కుంట, బోడ్గిర్‌పల్లి, షాబాద్

కొందుర్గు : చుక్కంపేట, ముట్పూర్, ఉమ్మెత్యాల్

చౌదరిగూడెం: తమ్మలపల్లి

మెయినాబాద్: ఎన్కేపల్లి

వికారాబాద్ జిల్లా:

పరిగి: యాబాజీగూడ, చిట్యాల, రాపోల్

'డయల్ యువర్ ఎస్పీ'కి

భారీ స్పందన

తొలిరోజే 26 ఫిర్యాదుల స్వీకరణ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

వికారాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఫిర్యాదులు అందజేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో 'డయల్ యువర్ ఎస్పీ ' కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటి రోజే మొత్తం 26 కాల్స్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులలో మహిళా భద్రతకు సంబంధించిన సమస్యలు, అక్రమ ఇసుక రవాణా, తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రతీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమంలో ఉంటుందన్నారు. ఫిర్యాదుల కోసం 08416255601 నంబర్‌ను సంప్రదించాలన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్ పాల్గొన్నారు.



చకచకా తాండూరు రైల్వే స్టేషన్ పనులు

7

రూ.24 కోట్లతో ఆధునికీకరణ

వచ్చే మార్చినాటికి పనులు పూర్తి

మురికి కూపంగా సుతారిగూడ చెరువు

చెరువులో కలుస్తున్న మురుగు

కాలేజీలు, హాస్టళ్ల నుంచి నేరుగా చెరువులోకే..

మృత్యువాత పడుతున్న చేపపిల్లలు

ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు



చెత్తాచెదారంతో సుతారిగూడ చెరువు

మేడ్చల్ టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ చెరువు రోజురోజుకు కాలుష్య కాసారంగా మారుతోంది. చెరువులో మురుగునీరు కలుస్తుండటంతో కాలుష్యమయంగా మారుతోంది. దీంతో చెరువులోని చేప పిల్లలు సైతం మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే స్థానిక రైతులు కలుషితమైన నీటిని పంట పొలాలకు కూడా వదలడం మానేశారు. కనీసం పశువులు దాహార్తిని తీర్చడానికి కూడా నీరు పనికిరాకుండా పోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

చెరువు పరిసర ప్రాంతాల్లోని కళాశాలలు, వాటి హాస్టళ్ల నుంచి నిత్యం వెలువడుతున్న మురుగును చెరువులోకి వదలడంతో చెరువు నీరు కలుషితమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక మున్సిపల్ అధికారులకు, జిల్లా

మిగతా 8వ పేజీలో...



పైప్‌లైన్ ఏర్పాటును నిలిపివేయాలి

కండ్లకోయ పరిధిలోని వ్యాపార సముదాయాలకు సంబంధించి కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్‌ను సుతారిగూడ చెరువులో కలపకుండా చర్యలు తీసుకోవాలి. సమీపంలో ఉన్న చెరువున వదిలేసి మా చెరువు కాలువలో కలపడం అన్యాయం. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి పనులను వెంటనే అడ్డుకోవాలి.

-చింతల భాస్కర్ ముదిరాజ్, సుతారిగూడ గ్రామస్తుడు

నాణ్యమైన పాల ఉత్పత్తులు అందించడమే లక్ష్యం



కోల్డ్ స్టోరేజీని ప్రారంభిస్తున్న అమిత్‌రెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన పాలు, పెరుగు, వివిధ రకాల పాల ఉత్పత్తుల అందించేందుకు విజయ డెయిరీ నిరంతరం చర్యలు తీసుకుంటుందని విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కోనిగూడ చౌరస్తా వద్ద విజయ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వేల లీటర్ల సామర్థ్యం గల నూతన కోల్డ్ స్టోరేజీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కోల్డ్ స్టోరేజీ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళీ, జీ.ప్రదీప్ కుమార్, మార్కెటింగ్ జీఎం కామేశ్, కోల్డ్ స్టోరేజీ నిర్వాహకుడు వాకిటి మాల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పట్టపగలు చైన్‌స్నాచింగ్

» మహిళ మెడలోంచి

4 తులాల బంగారు గొలుసు

లాక్కెళ్లిన ఆగంతకులు



సీసీ కెమెరాలో రికార్డయిన చైన్‌స్నాచింగ్ దృశ్యం

శామీర్‌పేట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు 4తులాల(40 గ్రాముల) బంగారు గోలుసును లాక్కెళ్లారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంటలో సోమవారం పట్టపగలే జరిగింది. బాధితురాలు, స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. తూంకుంటకు చెందిన మల్కారం జమున(45) ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తోంది. సోమవారం ఉదయం ఆమె జ్వరంతో బాధపడుతుండగా.. తూంకుంటలోని ఓ ఆస్పత్రికెళ్లి వైద్య సర్టిఫికెట్ తీసుకుని ఆ పాఠశాలలో సమర్పించడానికి బయల్దేరింది. కొద్ది దూరంలోనే కైజన్ పాత జిమ్ము సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఉదయం 11 గంటల సమయంలో వెనుక వైపు నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు ఆమె మెడలో ఉన్న దాదాపు 4 తులాల బంగారు చైన్‌ను లాక్కొని పారిపోయారు. గోలుసు లాక్కొనే క్రమంలో బాధితురాలు కిందపడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. గోలుసు లాక్కెళ్లడంతో జమున గుండెలు బాదుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. బైక్ పై వచ్చిన ఆ ఇద్దరు మాస్కులు ధరించి ఉన్నారు. కాగా, ఈ చైన్ స్నాచింగ్ ఆ రోడ్డు వద్ద ఉన్న మెడికల్ షాప్ సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. విషయం తెలుసుకున్న శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి కేసు నమోదు చేశారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను చేపట్టారు.



బాధితురాలు మల్కారం జమున



వృద్ధురాలిని పరిశీలిస్తున్న డాక్టర్ స్వర్ణకుమారి

వృద్ధుల పట్ల సేవాభావం, గౌరవం ఉండాలి

» జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి స్వర్ణకుమారి

వికారాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమాల్లో ఉండే వృద్ధుల పట్ల సేవాభావం, దయ, గౌరవంతో వ్యవహరించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి స్వర్ణకుమారి సూచించారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి ప్రాంతంలోని ప్రియదర్శిని వృద్ధాప్య హోమ్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల ఆరోగ్యాన్ని పరిశీలించారు. అనంతరం వారికి అవసరమైన మందులను అందించారు. ఆశ్రమం నిర్వాహకుల వినతి ప్రకారం ప్రతీ నెల ఒక రోజు హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రతీ రోజు యోగ సాధన, ఉదయం సాయంత్రం నడక, వారానికి ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందించాలని సూచించారు. అలాగే వారి కాలక్షేపానికి ప్రతి డార్మిటరీలో టీవీలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. సమాజంలో ఎవరూ వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వేధింపులకు గురి చేయకుండా చిన్న పిల్లల మాదిరి ప్రేమతో చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ కృప, డెమో శ్రీనివాసులు, మహేశ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు శివ కిషోర్, వంశీ, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట.. భక్తుల కిటకిట



రాంపల్లిలోని రామలింగేశ్వరాలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

కీసర రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కీసరగుట్టలో కార్తీక మాస ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. కార్తీకమాసం చివరి సోమవారం కీసరగుట్టకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద బారులు తీరారు. భక్తుల రద్దీ రీత్యా మంటపంలో సామూహిక అభిషేకాలు, ప్రాకర మంటపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గర్భాలయంలో అభిషేకం చేసుకోలేని వారు ఆలయ ప్రాంగణంలోని శివలింగాలను అభిషేకించారు. అనంతరం కార్తీక దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసరగుట్ట సమీపంలోని హండా పార్కులో పలువురు కార్తీక వనభోజనాలను ఆచరించారు. ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, చైర్మన్ తటాకం నారాయణశర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కీసరగుట్టకు వాహనాల తాకిడి పెరడడంతో కీసరవాణి వద్దనే వాహనాలను నిలిపివేశారు. ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను నడిపించారు. అలాగే నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో 30 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.



శివలింగానికి పూజచేస్తున్న భక్తులు

ఘనంగా లక్ష బిల్వార్చన

కులకచర్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల మండలంలోని పాంబండపై సామూహిక లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య ఏర్పాట్లు చేశారు. అర్చకులు దశరథం, పాండుశర్మ, అనంతమయ్య, అమరేందర్ పూజ కార్యమం నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



లక్ష బిల్వార్చనలో భక్తులు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

దోమ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వసంతజాదవ్ సోమవారం తెలిపారు. బొంరాస్‌పేట్ మండలం నుంచి దోమకు ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను జూనియర్ కళాశాల వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


విద్యార్థులు, పీడీని సన్మానించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు యాలాల విద్యార్థుల ఎంపిక

యాలాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): యాలాల జెడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15, 16 తేదీల్లో స్పోర్ట్స్‌మీట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగాయి. జెడ్పీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14లో డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానం, అండర్-17 విభాగం రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. డిస్కస్‌త్రోలో శివకుమార్, 3,000 మీటర్ల రన్నింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన సాయికిరన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధరామేశ్వర్, టీచర్లు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్,రవీంద్రనాథ్, అర్చన, భ్రమరాంబ, అరుణ పాల్గొన్నారు.

జోనల్ వాలీబాల్ పోటీల విజేత రంగారెడ్డి


వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు

మేడ్చల్ టౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పరిధి కిష్టాపూర్ వేముల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 8వ సీనియర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలికల జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ రంగారెడ్డి, వరంగల్ జిల్లాల మధ్య జరిగింది. రంగారెడ్డి జట్టు విజేతలుగా నిలిచింది. విజేతలకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కళాశాల చైర్మన్ మల్లారెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు.

వైద్య విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



విద్యార్థులకు వైట్ డ్రెస్‌ను అందిస్తున్న ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు విద్యార్థులు తపించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలోని మహేందర్‌రెడ్డి జనరల్ కళాశాలలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ సెరిమని కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో సేవాభావంతో మెలగాలని సూచించారు. ఎన్నో జన్మలు ఎత్తితే తప్ప మానవ జన్మరాదని, ఇలాంటి పరిస్థితుల్లో మానవాళికి మంచి చేయాలనే దృఢ సంకల్పం, ఆలోచన విద్యార్థులకు ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోయారాణి, మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, జీఎం నగేశ్, ఎంజీఎం రవిశర్మ, సీవోవో ఆజీమ్, విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.

బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం


కందుకూరులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు/మహేశ్వరం, నవంబరు17(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అట్టడుగు వర్గాల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ మహేశ్వరం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరులో కొమ్మగళ్ల అండాలు నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి సోమవారం ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ ఒక్కో యూనిట్‌కు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణానాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మల్లేష్, మాజీ జెడ్పీటీసీ జంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎస్.పాండు, నాయకులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, యాగేందర్‌గౌడ్, ప్రశాంత్‌కుమార్, జి.ప్రభాకర్‌రెడ్డి, కె.రాణాప్రతాప్‌రెడ్డి, జగన్, అఫ్జల్‌బేగ్, శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్, చిన్న జగన్, ఢిల్లీ శ్రీధర్, ఎగ్గిడి కృష్ణ, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం మండలం నాగారం పడమటి తండా, తుక్కుగూడ మున్సిపాలిటీ బానగూడ తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు కేఎల్లార్ హాజరయ్యారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ మొదలు నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరకు అట్టడుగు వర్గాల అభ్యున్నతికే కాంగ్రెస్ పెద్ద పీట వేస్తోందని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల మన్ననలు పొందుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు, నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు బీసీలంతా ఏకమవ్వాలి

షాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): హక్కుల సాధనకు బీసీలంతా ఏకమవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. రిజర్వేషన్ సాధన సమితి షాబాద్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారంతో 37వ రోజుకు చేరింది. దీక్షలో చందన్‌వెల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. రిజర్వేషన్ సాధన సమితి నాయకులు మాట్లాడుతూ.. జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, రమేష్‌యాదవ్, నర్సింహులు, చంద్రయ్య, రాము, గౌరీశ్వర్, శ్రీకరప్ప, పర్షవేది, గణేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నారాయణ, గోపాల్, రాంచంద్రయ్య, రాజమల్లు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

భార్య బతకదని ...

భర్త ఆత్మహత్య

» ఆస్పత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి



శ్రావ్య, విజయ్ (ఫైల్)

శంషాబాద్ రూరల్, నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి): భార్య మరణిస్తుందనే వార్తను తట్టుకోలేక ఓ భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సోమవారం జరిగింది. బెంగళూరుకు చెందిన విజయ్(40), శ్రావ్య(40) దంపతులు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తూ ఏడాదిగా శంషాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. చాలారోజులుగా వారికి సంతానం కలుగకపోవడంతో ఐవీఎఫ్ ద్వారా ప్రయత్నించారు. ప్రస్తుతం 8 నెలల గర్భంతో ఉన్న శ్రావ్యకు ఈ నెల 16న కడుపునొప్పి రావడంతో అత్తాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు కడుపులో ఉన్న ఇద్దరు కవల పిల్లలు మృతి చెందారని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అది విన్న విజయ్ తట్టుకోలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. అటు ఆస్పత్రిలో చావుబతుకుల్లో ఉన్న శ్రావ్యను మరో ఆస్పత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. అందుకోసం విజయ్‌కు ఫోన్ చేయగా స్పందించకపోవడంతో శ్రావ్యను ఆమె తల్లి మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రావ్య తుదిశ్వాస విడిచింది. ఆస్పత్రిలో భార్య, ఇంట్లో భర్త చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ బాలరాజు తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి



ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

వికారాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గుంతలమయమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని, రహదారులు, మండల, గ్రామ రోడ్లన్నింటికి మరమ్మతులు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ జిల్లా కార్యదర్శి మహేందర్, సీపీఐ నాయకులు గోపాల్ రెడ్డి, వై.గీత పేర్కొన్నారు. వామపక్ష పార్టీల నాయకులు సోమవారం ఆర్అండ్‌బీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. వారు మాట్లాడుతూ.. నాసిరక రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు రోడ్ల సమస్యలను అసలే పట్టించుకోవడం లేదన్నారు. అవసరం లేని చోట్ల సీసీ రోడ్లు వేస్తూ, అత్యవసర రోడ్లను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, సతీశ్, అక్బర్, సుదర్శన్, లాలయ్య, నర్సిములు పాల్గొన్నారు.

కీలక అవగాహ ఒప్పందం

» కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ వారసత్వ శాఖల మధ్య ఎంవోయూ



ఎంవోయూ పత్రాలతో అర్జున్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

కొడంగల్ రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కొడంగల్ ప్రభుత్వ డీగ్రీకళాశాల చరిత్ర విభాగం, తెలంగాణ వారసత్వ శాఖ(డిపార్టుమెంట్ ఆఫ్ హెరిటేజ్) మధ్య సోమవారం అవగాహన ఒప్పందం(ఎంవోయూ) జరిగింది. తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.అర్జున్‌రావు, డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు ఈ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశారు. అర్జున్‌రావు మాట్లాడుతూ.. కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలతో అవగాహన ఒప్పందం తమకు సంతోషదాయకమని, ఈ కళాశాల విద్యార్థులు తమ శాఖ జరిపే చారిత్రక తవ్వకాలు, అధ్యయన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులు చరిత్రకారులుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ వారసత్వ విభాగంతో తమ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకోవడం కళాశాల చారిత్రక ఘట్టం అన్నారు. దీంతో అధ్యాపకులు, విద్యార్థులు, వారసత్వ విభాగ తవ్వకాలు, అధ్యయనాల్లో పాల్గొని చరిత్ర విషయ పరిజ్ఞానం పెంచుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులు వారసత్వ శాఖ మ్యూజియాలను సందర్శించే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వారసత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ బి.మల్లు, సిబ్బంది ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు

సమన్వయంతో పని చేయాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికలకు 18సంవత్సరాలు, బాలురకు 21సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి జరిపించాలని, అంతకంటే తక్కువ వయసులో వివాహం చేస్తే శిక్షార్హులవుతారని తెలిపారు. బాల్య వివాహం జరిపించినా, పాల్గొన్నా చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనితారెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, సీడీపీవో వినితాదేవి, ఎంఈవో హీర్యానాయక్, ఏపీఎం సాంబశివుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పల్లవి, మణెమ్మ, ఎస్సై సుమలత పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో అనంతరెడ్డి

వడివడిగా..

(ఐదో పేజీ తరువాయి)

నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) దీనిపై బహిరంగ ప్రకటన విడుదల చేసింది. ఈ రోడ్డు నిర్మాణంతో వికారాబాద్ జిల్లాకు అభివృద్ధిలో మహర్దశ పట్టనుంది.

పారిశ్రామికంగా ఉపయోగకరం

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని ఆరు మండలాల పరిధిలోని 25 గ్రామాలను కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపింది. 100 మీటర్ల వెడల్పుతో మొత్తం 51.4కి.మీ మేర ఇపుడు రహదారి నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఇందులో మొయినాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్, షాబాద్ మండల పరిధిలోని సుమారు 35.5 కి.మీల రోడ్డు విస్తరణకు 2031 మాస్టర్ ప్లాన్‌లోనే రూపొందించినట్లు తెలిపింది. ఇపుడు దీన్ని రీజినల్ రింగురోడ్డు వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ గ్రామాల పరిధిలోని సర్వేనంబర్లను కూడా ప్రకటిస్తూ వీటిపై అభ్యంతరాలు ఉంటే ఈనెలాఖరులోగా తెలియపరచాలని పేర్కొంది. ఇదిలా ఉంటే ఈ రేడియల్ రోడ్ల నిర్మాణం వల్ల నగర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. నగరం అన్నివైపులా ఇలాగే అనుసంధానం చేయడం వల్ల పారిశ్రామికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుంది. రీజినల్ రింగురోడ్డును ఔటర్ రింగురోడ్డుకు అనుసంధానం చేస్తూ నగరం నలువైపులా నిర్మిస్తున్న 11 రేడియల్ రోడ్లలో ఏడు రహదారులు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ల నుంచే ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.

స్థానికంగా ఆందోళనలు

రేడియల్ రింగురోడ్డుకు ఇప్పటికే మార్కింగ్ పనులు మొదలయ్యాయి. అయితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పంట పొలాల్లో మార్కింగ్ చేయడంపై స్థానికంగా కలకలం రేపుతోంది. ఇప్పుడు హెచ్ఎండీఏ బహిరంగ ప్రకటనతో ఆ 25 గ్రామాల్లో అలజడి మొదలైంది. బహిరంగ ప్రకటనలో సర్వేనంబర్లు మాత్రమే ఇవ్వడంతో ఈ సర్వే నంబర్లలో ఉన్న రైతులంతా ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అక్కడక్కడ కొందరు సాధారణ ప్రజలు, ఉద్యోగులు చిన్న మొత్తాల్లో భూములు కొనుగోలు చేశారు. 200 గజాల నుంచి వేయి గజాల లోపు స్థలాలు కొన్నారు. వీరంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా శంషాబాద్ మండల పరిధిలోని గ్రామాల్లో అనేక మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. జీవిత కాలం సంపాదించిన సొమ్ముతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో భూములు కొన్న వీరందరూ ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారు. ఇటీవల పరిగిలో రైతులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ మండలంలోని కొన్ని ప్రాంతాల్లో కొంత మార్పులు చేశారు.

చకచకా తాండూరు రైల్వే స్టేషన్

ఆధునికీకరణ పనులు

» అమృత్ భారత్ కింద రూ.24కోట్లతో మోడర్నైజేషన్
» బ్రిటిష్ కాలం నాటి స్టేషన్
» స్టేషన్‌లో లిఫ్ట్, ఎస్కవేటర్, రోప్ వేల ఏర్పాటు
» వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి



మోడల్ రైల్వే స్టేషన్ నమూనా

తాండూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తాండూరులో బ్రిటిష్ కాలంలో నిర్మించిన రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ కార్యక్రమం కింద రైల్వే శాఖ ఆధునికీకరిస్తోంది. తాండూరు స్టేషన్‌తో పాటు పొరుగున ఉన్న కర్ణాటకలోని సేడం, చిత్తాపూర్ రైల్వే స్టేషన్లలో ఆధునిక సౌకర్యాలు కల్పించేలా పనులు చేపడుతున్నారు. ఇది మన రాష్ట్ర ప్రయాణికులకూ మేలు చేసే అంశం. గతంలో జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో చేవెళ్ల ఎంపీగా రైల్వే స్టేషన్ల మోడర్నైజేషన్‌కు నిధులు కేటాయించి కొన్ని పనులు చేశారు. తర్వాత వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అమృత్ భారత్ పేరిట దేశంలోని రైల్వే స్టేషన్ల ఆధునికీకరణలో భాగంగా తాండూరు స్టేషన్‌కు రూ.24 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రైల్వే స్టేషన్‌లో ఎంట్రీ బ్లాక్‌ను మార్చారు. ప్లాట్‌ఫారాలకు లిఫ్ట్, ఎస్కవేటర్ నిర్మాణాలు పూర్తయ్యాయి. అధునాత ఆఫీసులు కట్టారు. లేటెస్ట్ టెక్నాలజీ సిగ్నల్ వ్యవస్థను రూపుదిద్దారు. విశాల పార్కింగ్ హాల్, అధునాతన సౌకర్యాలు, వసతులతో రిజర్వేషన్ కౌంటర్లు కడుతున్నారు.

వేగవంతంగా నిర్మాణాలు


ఈ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే నెలలో రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారాన్ని ప్రారంభించనున్నారు. ఈ పనులను గత ఫిబ్రవరిలో రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ పరిశీలించి ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచనలు చేశారు. అక్టోబరులో డీవీఆర్ఎం పర్యటించి పరిశీలించారు. గత బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వేస్ డీఆర్ఎం గోపాలకృష్ణ సైతం పనులను పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని స్టేషన్ అధికారులకు సూచించారు. ప్రయాణికుల విశ్రాంతి భవనం, కోచ్ నంబర్ హోల్డింగ్ డిజిటల్ డిస్ప్లే ఏర్పాటు చేస్తున్నారు. స్టాల్స్‌ను, రైల్వే పోలీసుల కోసం ప్రత్యేకంగా స్టేషన్ రూమ్‌ను తీర్చిదిద్దుతున్నారు. అయితే స్థానికుల సౌకర్యార్థం జనరల్ బోగీలు పెంచాలని, లోకల్ రైళ్లను నడపాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యార్థినికి విద్యుత్ షాక్

» మంబాపూర్ జెడ్పీ పాఠశాలలో ఘటన



శ్రీవాణి



తరగతి గదిలో ఏర్పాటు చేసిన ఇన్వర్టర్ బ్యాటరీ

పెద్దేముల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినికి సోమవారం విద్యుత్ షాక్ తగిలింది. దీంతో బాలికను ఉపాధ్యాయులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. కోలుకున్న విద్యార్థిని తిరిగి పాఠశాలకు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. రుక్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీవాణి మంబాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతోంది. సోమవారం మధ్యాహ్న భోజనం అయ్యాక తిరిగి తరగతులు ప్రారంభం కావడంతో బయట నుంచి తరగతి గదిలోకి వెళుతుండగా డోరు పక్కనే ఉన్న ఇన్వర్టర్ బ్యాటరీకి ఆమె చెయ్యి తగిలింది. పదో తరగతి క్లాస్ రూంలో విద్యార్థులకు బోధించేందుకు ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డుకు కరెంటు సరఫరా కోసం ఇన్వర్టర్ ఏర్పాటు చేశారు. అయితే అది డోరుపక్కనే ఉండడం, దానికి సేఫ్టీ పరికరాలేవీ లేక శ్రీవాణికి కరెంటుషాక్ తగలింది. దీంతో ఒక్కసారిగా బాలిక భయపడిపోయింది. ఉపాధ్యాయులు ఆమెను వెంటనే వాహనంలో తాండూరు జిల్లాసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. చికిత్స అనంతరం ఏం భయం లేదని చెప్పడంతో విద్యార్థిని తిరిగి పాఠశాలకు చేరుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం బాగానే ఉందని తెలిసింది.

హాస్టళ్లలో ఆరోగ్యం, పారిశుధ్యంపై

అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, న్యూట్రీషన్, పారిశుధ్యం, డ్రగ్స్ నివారణలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమాధికారులు, గురుకులాల ఆర్సీవోలు, డీసీవోలు, స్పెషల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం గురుకులాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందిస్తోందన్నారు. ఈ విషయంలో పొరపాట్లకు తావు లేకుండా హాస్టళ్ల నిర్వహణను వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది బాధ్యతతో చూసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్వహణ, నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యా బోధన, ప్రతీ సబ్జెక్టుపై శ్రద్ధ చూపాల్సిన అవసరముందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ పక్కాగా రూపొందించించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలను అందించాలన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాస్టళ్లను నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు రామారావు, రామేశ్వరీదేవి, కేశురామ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవ పెంపే ప్రభుత్వ ధ్యేయం



ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రతీ పేద కుటుంబానికి మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పేదలు ఆర్థికంగా బలపడి ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజావసర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్వకుర్తి డిపో నుంచి వివిధ ప్రాంతాలకు నడిపే రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులను,



చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

అలాగే చెర్కూర్ రైతు వేదిక వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, వెల్దండలో మొక్కజొన్న కొనుగలు కేంద్రాన్ని ప్రారంభించారు. పలువురి ఇందిమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కొండకత్వ చెరువులో చేప పిల్లలను వదిలారు. గజ్జుబావి వద్ద పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలు, తండాలకు బీటీ రోడ్లు వేస్తామన్నారు. కల్వకుర్తి డిపోకు ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది కొత్త బస్సులను కేటాయించారని, వాటిని ప్రధాన పట్టణాలకు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తిప్పుతామని తెలిపారు. మత్స్యకారుల, రైతుల ఆర్థికాభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర, బోనస్‌లు పొందాలన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునికీకరించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. పురాతన ఆలయాలను పునరుద్ధరిస్తామన్నామని పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు క్షమించరన్నారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, నాయకులు భృంగి ఆనంద్‌కుమార్, సంజీవ్ కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, మోతీలాల్, అశోక్‌రెడ్డి, పర్వత రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 80 ఫిర్యాదులను స్వీకరించారు. పెన్షన్, వ్యవసాయం, గృహ నిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, ఆ ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నా భూమి ఆక్రమించి బెదిరిస్తున్నారు

» ప్రజావాణిలో కలెక్టర్‌కు వృద్ధుడి వేడుకోలు



కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదును అందజేస్తున్న కేఎస్ఎన్.రెడ్డి

ఇబ్రహీంపట్నం:ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి మంగల్‌పల్లిలో తన భార్య సుభాషిణి పేరిట ఉన్న 13గుంటల భూమిని ఓ రియల్టర్ ఆక్రమించి గోడ నిర్మించారని, ఈ విషయమై ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కేఎస్ఎన్.రెడ్డి అనే వృద్ధుడు ప్రజావాణిలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి గోడు వినిపించారు. తన భార్య క్యాన్సర్ పేషెంట్ అని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఇబ్బంది పెడుతున్నారని తెలిపాడు. తన భూమిని ఆక్రమించిన రియల్టర్‌కు మధురై ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ ఐఏఎస్ అధికారి బంధువని, తన పరపతిని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి చేసి భూమి తనకు కాకుండా బెదిరిస్తున్నాడని వాపోయారు. పోలీసు, మున్సిపల్ అధికారులకు తగు ఆదేశాలు జారీచేసి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై విచారణ జరిపించి న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్జీదారుల నమ్మకాన్ని నిలబెట్టాలి



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి

మేడ్చల్(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో ఆమె అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిపి ప్రజావాణిలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి 109 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అధికారులతో అన్నారు. అలాగే తిరస్కరణకు గురయ్యే దరఖాస్తుల గురించి తిరస్కరించేందుకు గల కారణాలను తప్పక తెలియజేయాలన్నారు. దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్ సీఐగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

» సీఐల బదిలీ తప్పదని ముందే చెప్పిన ఆంధ్రజ్యోతి



ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

తాండూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డిని రెండు రోజుల క్రితం ఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన వెంటనే తాండూరు రూరల్ సీఐ నగేష్‌ను సైతం ఐజీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఐజీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని రూరల్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం హడావిడిగా బాధ్యతలు చేపట్టారు. తాండూరు పోలీసుల పనితీరుపై ఉన్నతాధికారులు అసంతృప్తితో ఉన్నారని డీఎస్పీ, తాండూరు రూరల్ సీఐలపై, ఇద్దరు ఎస్ఐలపై వేటు తప్పదని ఆంధ్రజ్యోతి ఈ నెల 13నే కథనాన్ని ప్రచురించింది. అనుకున్నట్లుగానే రూరల్ సీఐ బదిలీ అయ్యారు. అంతకు ముందే డీఎస్పీ ట్రాన్స్‌ఫర్ అయ్యారు. తాండూరు అర్బన్ సీఐ సంతోష్‌కుమార్‌కు పోలీసు ఉన్నతాధికారులతో ఉన్న సంబంధాల కారణంగా ట్రాన్స్‌ఫర్ కాలేదని తెలుస్తోంది. అలాగే విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న పెద్దేముల్, బషీరాబాద్ ఎస్ఐలపైనా బదిలీ వేటు తప్పదని భావిస్తున్నారు. ఈ తరుణంలో పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ విచారణ పేరుతో ఒక వ్యక్తిని స్టేషన్‌కు రప్పించి దారుణంగా కొట్టారని ఆరోపణలు వచ్చాయి. ఆయనపై సస్పెన్షన్ వేటుపడే అవకాశం ఉందని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

ఇందనూర్-రావుల్‌పల్లి శివారులో చిరుత సంచారం!



ఇందనూర్, రావుల్‌పల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఫారెస్టు అధికారులు

కొడంగల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ మండలంలోని ఇందనూర్, రావుల్‌పల్లి గ్రామాల శివారులో చిరుత సంచరిస్తున్నట్లు ఆయాగ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా చిరుత సంచరిస్తోందని వ్యవసాయ పొలాల్లో ఆనవాళ్లు ఉన్నట్లు స్థానికులు సోమవారం కొడంగల్ ఫారెస్టు శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఫారెస్టు శాఖ అధికారులు సవిత, ఫారూక్‌అలీ, రవి ఆయా గ్రామాల శివారులోకి వెళ్లి వ్యవసాయ పొలాల్లో పరిశీలించారు. ఈ ప్రాంతంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటు వైపు ఎవరూ రావొద్దని అధికారులు సూచించారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టి, కార్తీకదీపాలు వెలిగించి శివయ్యకు పాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం భక్తులు పెద్దఎత్తున కార్తీక దీపాలను వెలిగించారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, నవంబరు 17



ఘట్‌కేసర్: శ్రీరామ కల్యాణ కామేశ్వరి నవశక్తి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



శామీర్‌పేట శ్రీభవానిరామ లింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి హారతి ఇస్తున్న ప్రధానార్చకులు మురళీధర్‌శర్మ →



ఘట్‌కేసర్ రూరల్: అన్నదానంలో కాంగ్రెస్ బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్



కొడంగల్ రూరల్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహిస్తున్న ఇందనూర్ భజన మండలి సభ్యులు



తాండూరు భద్రేశ్వర ఆలయంలో రుద్ర లింగేశ్వరస్వామి రూపంలో అలంకరణ ←

క్రైం కార్నర్

ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

మేడ్చల్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) ఓగృహిణి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లా ములుగు మండలానికి చెందిన రఘు, సరిత(28) దంపతులు ఐదు సంవత్సరాలుగా స్థానికంగా ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ మేడ్చల్ పట్టణంలోని రైల్వే అండర్ పాస్ వంతెన సమీపంలోని ఓఇంట్లో అద్దెకు నివాసముంటున్నారు. భర్త రఘు ఉద్యోగ రీత్యా సోమవారం ఉదయం వెళ్లి రాత్రి 8గంటలకు ఇంటికి తిరిగివచ్చి తలుపుతట్టగా సరిత తలుపు తీయలేదు. దీంతో అనుమానం వచ్చి కిటికీనుంచి చూడగా ఆమె ఫ్యానుకు ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. దీంతో భర్త పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

పశువుల కాపరి అదృశ్యం



కుర్వ జగ్గప్ప(ఫైల్)

బషీరాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి) పశువుల కాపారి అదృశ్యమైన ఘటన బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. మండలంలోని నవాంద్గీ గ్రామానికి చెందిన కుర్వ జగ్గప్ప బషీరాబాద్‌కు చెందిన అజయ్‌ప్రసాద్ దగ్గర గతేడాదిన్నర కాలంగా పనిచేస్తున్నాడు. రోజు వారీగా ఇంట్లోంచి ఆవులను మేపేందుకు ఈనెల 13వ తేదీన ఉదయం 6గంటలకు పనికి వెళ్లిన కాపరి సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. అతడి భార్య పార్వతి తన బంధువులు, ఇతరచోట్ల భర్త ఆచూకీ కోసం ఆరాతీశారు. భర్తజాడ తెలియకపోవడంతో అతడి భార్య సోమవారం పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నుమాన్‌అలీ తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మోమిన్‌పేట్: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో సృజన సాహిత్య

మోమిన్‌పేట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలని ఎంపీడీవో సృజన సాహిత్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈవో మల్లేశంతో కలిసి సందర్శించారు. ప్రత్యక్షంగా విద్యాబోధన పద్ధతుల ద్వారా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మల్లేశం, ఎంపీవో యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు నర్సిములు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంలోని మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేక అధికారి మోహన్‌కృష్ణ, ఎంఈవో అంజిలప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పరిగి: కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీవో హరిప్రియా రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంఈవో గోపాల్, ఏవో రజిత, ఏపీవో ఉష, ఏపీఎం రాజులు మండలంలోని ఆయా పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు, బోధన, మధ్యాహ్న భోజనం గురించి వివరాలు సేకరించారు.

దోమ: విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ గోవిందమ్మ సూచించారు. మండలంలోని బొంపల్లి, బాసుపల్లి ప్రాథమిక పాఠశాలలను సోమవారం ఆమె సందర్శించారు. వంట గది, వంట సామగ్రి, మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో వెంకట్‌తో కలిసి పరిశీలించారు.

చౌడాపూర్: విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చౌడాపూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమలింగం, ఎంఈవో రాంచందర్, హెచ్ఎం సర్వమంగళ, సీఆర్‌పీ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: తహసీల్దార్ తారాసింగ్ తన సిబ్బందితో సోమవారం గోనూర్, వీర్‌శెట్టిపల్లి, నారాయణపూర్ పాఠశాల్లో బియ్యంను తనిఖీ చేశారు. ఎంపీడీవో విశ్వప్రసాద్ చెంగోల్ పాఠశాల్లో మధ్యాహ్న భోజన బియ్యంను పరిశీలించారు.



సుల్తాన్‌పూర్ పాఠశాలలో ఎంపీడీవో హరిప్రియ

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌడాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): చౌడాపూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్‌తో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, మఠం రాజశేఖర్, కృష్ణయ్య, నర్సిములు, మేగ్యానాయక్, మాన్య నాయక్, చెన్నప్ప, పాండు, పులి రాములు పాల్గొన్నారు.

బస్సులు నడపాలి

మేడ్చల్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హనుమాన్ నగర్, రథం శాల, రైల్వే గేట్ వద్ద నుంచి నగరంలోని సికింద్రాబాద్, రాణిగంజ్‌లకు బస్ సర్వీసులు నడపాలని కోరుతూ మేడ్చల్ మాజీ కౌన్సిలర్ చాప రాజు స్థానిక డిపో అధికారులను సోమవారం విన్నవించారు.

నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు: ఏసీపీ



వాహన తనిఖీలో మల్కాజిగిరి ఏసీపీ ఎస్ చక్రపాణి, సీఐ రాజువర్మ

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి) : నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మల్కాజ్‌గిరి ఏసీపీ ఎస్.చక్రపాణి హెచ్చరించారు. పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం ఆయన సీఐ రాజువర్మతో కలిసి పలుచోట్ల వాహనాల తనిఖీలు చేపట్టారు. నంబర్‌ప్లేట్లు మార్చి వాహనాలు నడిపితే చీటింగ్‌కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారన్నారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట తెచ్చుకోవాలన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సూచించారు. తాండూరు మున్సిపల్ అధికారులతో సోమవారం హైదరాబాల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పనులపై కమిషనర్ యాదగిరితో కలిసి సమీక్షించారు. మున్సిపల్ పరిధిలో గల జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరాతీశారు. వార్డులలో చెత్త సేకరణ, విద్యుద్దీపాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పట్టణ సుందరీకరణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాకుండా వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించాలి

తాండూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించాలని తాండూరు సబ్‌కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్ బీఎల్‌వోలను ఆదేశించారు. తాండూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి బోగస్ ఓటర్లను తొలగించాలన్నారు. నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచాలని సూచించారు. తాండూరులో ఫేక్ ఆధార్‌కార్డులతో ఓటర్ జాబితాలో పేరు ఉంటే తక్షణమే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, ఎలక్షన్ డీటీ లలిత పాల్గొన్నారు.

యాలాల ఎంపీడీవో పుష్పలీల కమిషనర్ కార్యాలయానికి అటాచ్

యాలాల, నవంబరు 17, (ఆంధ్రజ్యోతి): విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా యాలాల మండల ఎంపీడీవో పుష్పలీలను పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఎంపీడీవో పుష్పలీల సక్రమంగా విధులు నిర్వహించడం లేదంటూ స్థానికులు కొందరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ యాలాల ఎంపీడీవోను కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేశారు. పుష్పలీల యాలాల ఎంపీడీవోగా దాదాపు మూడున్నర సంవత్సరాలు విధులు నిర్వహించారు. కొత్తగా యాలాల ఎంపీడీవో బాధ్యతలను ఎవరికీ అప్పగించలేదు.

బస్సు ప్రమాద బాధితులకు స్పీకర్ ఆర్థిక సాయం

ధారూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద బస్సు-టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితులకు స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ స్వంతంగా ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా సోమవారం కేరెల్లికి చెందిన జయసుధకు రూ.50వేలు, ధారూరుకు చెందిన నందినికి రూ.25వేలు, కొండాపూర్‌కుర్దుకు చెందిన యశ్వంత్‌రెడ్డికి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాన్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'బస్సు జాత'ను జయప్రదం చేయాలి

కొడంగల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నిర్వహించిన పోరాటాలను, త్యాగాలను నేటి యువతరానికి గుర్తుచేసేందుకు గద్వాల్‌లో ప్రారంభమైన బస్సుజాత మంగళవారం ఉదయం 10గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని సీపీఐ నాయకులు సురేశ్‌కుమార్ సోమవారం ఓప్రకటనలో పేర్కొన్నారు. సీపీఐ 100సంవత్సరాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు.

పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

పరిగి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మిట్టకోడూరు ఉన్నత పాఠశాలలో గ్రామస్థులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఎంఈవో గోపాల్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వర్, హెచ్ఎంలు బుద్దదేవ్, ఎండీ ఉస్మాన్‌అలీ, ఏపీసీ చైర్మన్ అనితరాణి, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలతో ఉల్లాసం



క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

దుద్యాల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఉల్లాసాన్ని కలిగిస్తాయని హెచ్ఎం పూర్ణచందర్‌రావు అన్నారు. మండలంలోని కుదురుమళ్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులను సోమవారం గ్రామ సమీపంలోని పంట పొలాలు, చెరువుల వద్దకు తీసుకెళ్లి వివరించారు. వరినారు నుంచి రాశులు చేసే వరకు అవలంబించే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీనివాసులు, తిరుపతి, మంజుల పాల్గొన్నారు.

మురికి కూపంగా సుతారిగూడ చెరువు

(ఐదో పేజీ తరువాయి)

అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ విద్యా సంస్థలు స్థానిక ఎమ్మెల్యేకు సంబంధించినవి కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. రోజురోజుకు కలుషితమవుతున్న చెరువు దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దుర్వాసనతో చెరువు పరిసరాల్లోకి వెళ్లాలంటేనే స్థానికులు జంకుతున్నారు.

కొత్తగా మరో డ్రైనేజీ పైప్‌లైన్

ప్రస్తుతం మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ జాతీయ రహదారి వద్ద ఉన్న పలు వ్యాపార సముదాయాల నుంచి వెలువడే మురుగును సైతం సుతారిగూడ చెరువులో కలిపే దిశగా మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించారు. గతంలో ఈ డ్రైనేజీ పైప్‌లైన్‌ను కండ్లకోయ చెరువులో కలిపేందుకు అధికారులు చర్యలు చేపట్టగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు కండ్లకోయ చెరువు నుంచి సుతారిగూడ చెరువుకు అలుగు నీరు చేరదీసే కాలువలో కలిపే పనులు చేపట్టారు. దీంతో చెరువు నీరు మరింత కలుషితమవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సుతారి గూడ ప్రజలు ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కండ్లకోయ వద్ద చెరువులో మురికి నీరు కలపడానికి కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ →

గత పాలకుల వైఫల్యమే కారణం

గత పాలకుల వైఫల్యం కారణంగా చెరువు కలుషితమైంది. స్థానిక కళాశాలలు, వాటి హాస్టళ్ల నుంచి వెలువడే మురుగును పైప్‌లైన్లను నేరుగా చెరువులో కలిపినప్పటికీ వారు చూసీచూడనట్టుగా వ్యవహరించారు. నాయకులు నిర్లక్ష్యం కారణంగా చెరువు మురికి కుంటలా మారింది. కనీసం పశువులు కూడా ఆ నీటిని తాగలేని పరిస్థితి.

- మల్లేష్, సుతారిగూడ గ్రామస్తుడు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

కొడంగల్ రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతుధర పొందాలని తహసీల్దార్ రాంబాబు, కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్ అన్నారు. మండలంలోని పర్సాపూర్, పెద్దనందిగామా, కొడంగల్, హస్నాబాద్ గ్రామాల్లో పీఏసీఎస్, అప్పాయిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, జగదీశ్వర్ రెడ్డి ప్రశాంత్, శివ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

పరిగి: ప్రభుత్వ కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ బి.పరశురాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, రంగంపల్లి, గడిసింగాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అయాబ్, నాయకులు కె.సురేష్‌చందర్‌రెడ్డి, తావుర్యానాయక్, టి.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రాంలు, యాదవరెడ్డి, పాండు, రవికాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.



దుద్యాల: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్‌గుప్తా, ప్రశాంత్

కులకచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి అన్నారు. సాల్వీడ్‌లో సోమవారం ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొండయ్యగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

దుద్యాల్: వరి మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్‌గుప్త, ఏఎంసీ చైర్మన్ అంబయ్యగౌడ్ అన్నారు. మండలంలోని హస్నాబాద్ గ్రామంలో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశం, తూర్పు భీములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవాలి



మట్లాడుతున్న డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరావు

మేడ్చల్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నూతన వైద్యవిధానాలపై అవగాహన పెంచుకోవాలని ఎల్‌వీప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరావు అన్నారు. ఆప్తమాలజీలో సాంకేతిక పరిజ్ఞానం అందజేసేందుకు మేడ్చల్ మండలం ఘనాపూర్ మెడిసిటీ ఇనిస్టిట్యూట్‌తో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సోమవారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఇరు సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఆప్తమాలజీలో కొత్త పరిశోధనలు చేయటంతో పాటు సాంకేతిక పద్ధతులను అవగతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణుడు డాక్టర్ డాక్టర్ నర్సింగ్ రావు, ఇరు సంస్థల ప్రొఫెసర్లు డాక్టర్ శివరామ కృష్ణ, డాక్టర్ మధు కే. మోహన్, పద్మజ కుమార్ రాణి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

మున్సిపల్ సిబ్బంది సంక్షేమానికి కృషి

ఘట్‌కేసర్: మున్సిపల్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో సిబ్బందికి వస్త్రాలు, సబ్బులు, నూనె, టవల్స్, చేతితొడుగును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అశోక్, సాయిరాజ్, ఆర్ఐలు పాల్గొన్నారు.

షీటీం అవగాహన

పూడూరు: పెద్ద ఉమ్మెంతల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం షీటీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సింహులు మాట్లాడుతూ.. ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాధిక, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కులకచర్ల: విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేందర్ బహదూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయానికి చేరుకున్న ఇందిరమ్మ చీరలు



తాండూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఐకేపీ కార్యాలయానికి సోమవారం ఇందిరమ్మ చీరలు వచ్చాయి. గతంలో 18వేల చీరలు రాగా తాజాగా మరో 25వేల చీరలు కార్యాలయానికి చేరాయి. బుధవారం(రేపు) మాజీ ప్రధాని ఇందిరమ్మ జయంతి సందర్భంగా డ్వాకా మహిళలకు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

తాండూరు మండల సూపరింటెండెంట్‌గా సంపత్ కుమార్



సంపత్ కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

తాండూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సూపరింటెండెంట్‌గా సంపత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. మేడ్చల్ మండలం పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. తాండూరు మండల పరిషత్ కారాలయంలో విధుల్లో చేరారు. ఆయనను ఎంపీడీవో విశ్వప్రసాద్, సిబ్బంది సన్మానించారు.

మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత



కులకచర్ల చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఆంజనేయులు

కులకచర్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారులకు ప్రభుత్వం చేయూతనిచ్చి అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. జిల్లా మత్స్య సహకార శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చెరువు, కుంటల్లో చేపపిల్లలను వదిలారు. ఆయా గ్రామ మత్స్య సహకార సంఘాల ఆధీనంలో గల చెరువు, కుంటల్లో దాదాపు 9.85 లక్షలకు పైగా చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ మొగులయ్య, మత్స్య సహకార శాఖ జిల్లా అధికారి వెంకటయ్య, గోపాల్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా



రోడ్డుపై వృథాగా పోతున్న మిషన్ భగీరథ తాగునీరు

చౌడాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మిషన్‌భగీరథ తాగునీటి పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృథా అవుతోంది. మరికల్‌లో తాగునీటిని సరఫరాచేసే పైపులైన్ లీకేజీ కావడంతో నీరువృథాగా రోడ్డుపై పారుతోంది. పైపులైన్ లీకేజీ అయినా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. రోడ్డుపై నీరుపారడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతు చర్యలు చేపట్టాలని కోరారు.

పత్తి కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

దౌల్తాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించి వెంటనే సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీసీఐ అధికారులు పూటకో నిబంధనతో రైతులు, జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తేమ శాతం 12 కంటే ఎక్కువ వస్తుందన్నారు.

విద్యాసంస్థలను తరలించొద్దు

కొడంగల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదని జేఏసీ నాయకులు అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్‌లో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్‌లు సురేశ్‌కుమార్, ఎస్ఎం.గౌసన్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య, బస్వరాజ్, వికార్ తదితరులు పాల్గొన్నారు.